## ఆర్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య దినోత్సవం

మైదుకూరు జూన్ 2, ప్రభాతవార్త



మైదుకూరు మండలంలోని మైదుకూరు ఖండ వనిపెంట గ్రామం నందు హిందూ సామ్రాజ్య దినోత్సవము రాష్ట్ర స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. పరిసర గ్రామాల నుంచి వచ్చిన హిందూ బంధువులు అశేషంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ ఉత్సవంలో శివాజీ మహారాజ్, విజయ మాత శంభాజీ మహారాజ్, సమర్థ రామదాసు తానాజీ, భరతమాత, అల్లూరి సుభాష్, చంద్రబోస్, రానా ప్రతాప్ సింగ్ మొదలగు చిన్నారుల వేషాలు అలరించాయి. ఈ కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధి శ్రీ ఉల్లిస్ బాల రంగయ్య, శ్రీ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ప్రధాన అర్చకులు శ్రీ శ్రీకాంత్ స్వామి, తమ తమ ఉపన్యాసంలో హిందూ సామ్రాజ్య దినోత్సవ విశిష్టత గురించి తెలిపారు.

## రెజ్లర్లకు మద్దతుగా పోరాడుదాం

### వీసీకే రాష్ట్ర నేత శివప్రసాద్

మదనపల్లె, జూన్ 2 ప్రభాతవార్త



బంగారు పతకాలను సాధించి దేశానికి గౌరవాన్ని సాధించిపెట్టిన రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఆసంఘం చీఫ్ పార్ల మెంటు సభ్యులు బ్రిజ్ భూషణ్‌శరన్ సింగ్‌న్ అరెస్టు చేయాలని నేడొక ప్రకటనలో కోరారు. లైంగిక వేధింపులకు పాల్పడిన భూషన్‌పై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పిటిఎం శివప్రసాద్ కోరారు. ఎంతో నేరచరిత్ర కలిగిన బ్రిజ్ భూషణ్, వ్యక్తిని స్వయంగా చంపినట్లు ఒప్పుకొన్నాడని శివప్రసాద్ ఆరోపించారు. రెజ్లర్లు ఇచ్చిన ఫిర్యాదుపై ఢిల్లీ పోలీసులు రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రెజ్లర్ల ఆందోళనకు మద్దతుగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీసికే నాయకులు పాల్గొన్నారు.

## విద్యాకానుక కిట్లను పరిశీలించిన డివైఈఓ

మదనపల్లెక్రైం, జూన్ 2 ప్రభాతవార్త :



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిల్వ వుంచిన విద్యాకానుక కిట్లను మదనపల్లె డివైఈఓ క్రిష్ణప్ప, ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లె మండలంలో 16458 మంది విద్యార్థులు వున్నారన్నారు. వీరందరికి సరిపడ విద్యాకానుక కిట్లు రావటం జరిగిందన్నారు. వీటిని 7వ తేది నుంచి 11వ తేది వరకూ అన్ని పాఠశాలలకు చేరవేస్తామన్నారు. 12వ తేది పాఠశాల తెరిచిన రోజే వాటిని విద్యార్థులకు అంద జేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రెడ్డెన్నశెట్టి, సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

మదనపల్లెక్రైం, జూన్ 2 ప్రభాతవార్త :



కుటుంబకలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మొలకలచెరువు మండలం చౌడేసముద్రంకు చెందిన పి.మదన్ మోహన్‌గుప్త (61) వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్య సుజాతమ్మ, కుమరుడు, కుమార్తె ఉన్నారు. ఇతను కుటుంబకలహాలతో గ్రామసమీపంలోని వ్యవసాయ పొలం వద్ద నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వటంతో పోలీసులు సంఘటనా స్థలం వద్దకు చేరుకుని పరిశీలించారు. అప్పటికే ఆయన మృతి చెందటంతో మృత దేహంను శవపరీక్షల నిమిత్తం మదనపల్లె జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మొలకలచెరువు ఎస్ఐ తెలిపారు.

## జనకోసం జనసేన పాదయాత్ర

### మైఫోర్స్ మహేష్

మదనపల్లెక్రైం, జూన్ 2 ప్రభాతవార్త :



జనం కోసం జనసేన పాదయాత్రలో భాగంగా మైఫోర్స్ మహేష్ బికెపల్లెలో ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకోంటున్నారు. ఈ క్రమంలో బికెపల్లె ప్రజలు కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు, రోడ్డు, వీధిదీపాలు ఎవరు వచ్చినా, ఏ పార్టీ వచ్చిన బికెపల్లెలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగలిలా మారా యన్నారు. సమస్యలు విన్న మహేష్ ఉన్నతాధికారులు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పోరడడానికి సిద్దం అవుతామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి వెళ్ళి సమస్యలపై ఆరా తీస్తుండడంతో స్థానిక ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా సమావేశాన్ని విజయవంతం చేయండి

### కురబలకోట ఎంపిపి దస్తగిరి

మదనపల్లె, జూన్ 2 ప్రభాతవార్త:



కురబలకోట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం జరిగే సోషల్ మీడియా ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని కురబల కోట ఎంపిపి బిజినేపల్లి దస్తగిరి కోరారు. శుక్రవారం ఆయన మదనపల్లెలో విలేకర్లతో మాట్లాడుతూ తంబళ్ళపల్లె, పుంగనూరు, మదనపల్లె నియోజకవర్గాల సోషల్‌మీడియా ఆత్మీయ సమావేశం రాజంపేట ఎంపి, లోకసభ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అధ్యక్షతన జరుగుతుందన్నారు. సమావేశానికి మూడు నియోజకవర్గాలకు చెందిన సోషల్ మీడియా కన్వీనర్లు, మండల కన్వీనర్లు పాల్గొని విజయవంతం చేయా లన్నారు. ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, నవాజ్‌బాషా, చింతల రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి హాజరవు తారన్నారు.

## ముదివేడు ఎస్ఐకు ఘన సన్మానం

కురబలకోట, జూన్ 2 ప్రభాతవార్త:



ముదివేడు పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా నియామకమైన ఎస్ఐ మోబీన్‌తాజ్‌ను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దస్తగిరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముదివేడు పోలీస్ స్టేషన్ కు తొలి మహిళా ఎస్ఐగా మోబీనాతాజ్ నియామకం కావడం అభినందనీయమన్నారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, ఆర్‌బికె ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్

కురబలకోట, జూన్ 2 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లాకలెక్టర్ పిఎస్. గిరీష్‌ను శుక్రవారం మట్లివారిపల్లె సర్పంచ్ సోమిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్ర మైన రాయచోటిలో జరిగిన రైతు మిత్ర వాహన సదస్సులో పాల్గొన్న సర్పంచ్ రైతుమిత్ర గ్రూపు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్‌తోపాటు రైతుమిత్ర గ్రూపుసభ్యులు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను కలిశారు. రైతుమిత్ర గ్రూపులను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు.

## మిట్స్‌విద్యార్థులు ఇండస్ట్రీ విజిట్

కురబలకోట, జూన్ 2 ప్రభాతవార్త :



మిట్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు మూడవ సంవత్సరం చదువుతున్న బిటెక్ విద్యార్థులు పాండిచ్చేరిలోని ఏసర్‌ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని సందర్శిం చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. అక్కడ ఇండస్ట్రీలో కంప్యూటర్ ల్యాప్‌టాప్ తయారీ విధానాలను అక్కడ పనిచేసే నిపుణులు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు టెక్నాలజీ పరంగా ప్రస్తుత మార్కెట్‌లో నూతన సాఫ్ట్‌వేర్లు నుంచి వివిధ టెక్నాలజీలపై అవగాహన కల్పించేందుకు ఇండస్ట్రీ విజిట్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఏసర్ కంపెనీ హెచ్‌ఆర్ జైకిషన్ మాట్లాడుతూ ల్యాప్‌టాప్ తయారు చేయడానికి వాడే పరికరాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, విభాగాదిపతులు పాల్గొన్నారు.

## వేరు శనగ విత్తనపు కాయలు పంపిణీకి సిద్దం

కురబలకోట, జూన్ 2 ప్రభాతవార్త :



ఖరీఫ్ సీజన్‌లో వేరుశెనగ విత్తనపు కాయలు సబ్సిడీపై రైతు లకు పంపిణీ చేసేందుకు మండలానికి రెండువేల క్వింటాళ్ళను సరఫరా చేసిందని మండల వ్యవసాయ అధికారిణి సుధా తెలిపారు. కె-6 రకం విత్తనపు కాయలు సరఫరా అయినట్లు ఆమె తెలిపారు. మండలంలోనే 11 ఆర్‌బికే కేంద్రాల్లో ఈ కాయలను పంపిణీకి సిద్దం చేసినట్లు ఆమె తెలిపారు. 30కిలోల బస్తా ధర సబ్సిడీపై రూ.1674లు రైతులకు విక్రయించనున్నట్లు ఆమె తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకాలు కలిగిన రైతులకు వారి విస్తీర్ణాన్ని బట్టి ఒక్కో మూట నుంచి మూడు మూటల కాయల వరకు రైతులకు పంపిణీ చేస్తామని ఆమె చెప్పారు. పంపిణీ చేసే తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. మండలానికి 40 శాతం సబ్సిడీతో రైతుమిత్ర గ్రూపులకు 5 ట్రాక్టర్లు మంజూరు అయినట్లు ఆమె తెలిపారు. వాటిని రైతుమిత్ర గ్రూపులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

## ముస్లీంల అభ్యున్నతి కోసం ఎంపీని కలిసిన మత పెద్దలు

పీలేరు, జూన్ 2 ప్రభాతవార్తః



పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు లోక్‌సభ ప్యానల్ స్పీకర్ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిగారిని తిరుపతిలోని తన స్వగృహంలో వాల్మీకిపురంకు చెందిన పలువురు ముతవల్లీలు. మత పెద్దలు కలిసి వాల్మీకిపురంలోని మసీదులు, పీర్ల చావడిలు అభివద్ధి కోసం నిధులు కేటాయించాలని , వారి అభ్యున్నతి కోసం 5 ఎకరాల స్థలం కేటాయించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించినటువంటి ఎంపీ, ఎమ్మెల్యే గారితో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు ఈసందర్భంగా నియోజకవర్గంలో ఎప్పుడులేని విధంగా ముస్లీం అభివద్ధి కోసం నిదులు మంజూరు చేయడంతో నియోజకవర్గంలోని ముస్లీంలు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌బాషా, దర్గా కమిటీ ఛైర్మన్ సంధాని బాష, వార్డుమెంబర్లు ఇర్ఫాన్, మహమ్మద్ అలీ, గఫూర్, ఖాజాపీర్, రషీద్, షాహిద్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నేలమట్టమైన కోళ్ల ఫారాలు

రామసముద్రం జూన్ 2, ప్రభాతవార్త



రామసముద్రం మండలంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.అందులో కేసి పల్లి వనగానపల్లి ఆ ప్రాంతాలలో వాన గాలి బీభత్సం సృష్టించింది. భయంకరమైన ఉరుములు మెరుపులు గాలి రావడంతో ప్రజలు ఒక్క సారిగా ఉలిక్కిపడ్డారు. అందులో భాగంగా కేసి పల్లి కి చెందిన రైతు ఆర్ సతీష్ రెడ్డి అతని భార్య అనుష రెడ్డి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండే వారు. వ్యవసాయంలో ఏమి గిట్టుబాటు కాకపోవడంతో అప్పుచేసి కొత్తగా మూడు కోళ్ల ఫారాలు షెడ్లు వేశారు. గురువారం వచ్చిన అకాల వర్షానికి పూర్తి గా మూడు షెడ్లు తంసమైపోయాయి.పూర్తిగా నేలమట్టం అయిపోవడం తో ఆ రైతు కన్నీరు మున్నేరు అవుతున్నారు.అతను కంటి తడి పెడుతూ నాకు ప్రభు త్వం సాయం చేసి నన్ను నా కుటుంబాన్ని ఆదుకోవాలని విన్న వించు కున్నారు. సంఘటన స్థలానికి వైస్ ఎంపీపీ రమణారెడ్డి నష్టం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే నవాజ్ భాషాకి తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే నవాజ్ భాష రెవిన్యూ,ఉద్యానవన, విద్యుత్ శాఖలను ఆదేశించారు.అధికారులు తొందరగా నివేదికలు సిద్దం చేసి నష్టపోయిన రైతులు నివేదిక పంపాలని తెలిపారు.ఈ విషయంపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. అనంతరం పంటలను కూలిపోయిన చెట్లను విద్యుత్ వైర్లను పరిశీలించి నివేదిక సిద్దం చేయమని అధికారులను ఆదేశించారు.పరిశీలిస్తున్న అధికారి ఎం ఆర్ ఓ దైవరాజన్ లు పంట నష్టాన్ని అంచనా వేయాల్సి ఉంది.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమణారెడ్డి,సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, రైతులు,రైతు కూలీలు చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతర సందర్భంగా పట్టు వస్త్రాల సమర్పణ



వాల్మీకిపురం, జూన్ 2 ప్రభాతవార్తః

స్థానిక శ్రీనల్లవీర గంగాభవాని జాతర మహోత్సవాలను పురస్కరించుకుని వాల్మీకిపురానికి చెందిన ఉపాధ్యాయ దంపతులు సురేష్, అరుణ కుమారిలు ఆలయ అభివద్ధి కమిటీ ఛైర్మన్ మెరంరెడ్డి రామకుమార్‌రెడ్డికి పట్టు వస్త్రాలను చేతికి అందజేశారు. ఆదివారం జాతర సందర్భంగా పట్టు వస్త్రాలు అమ్మవారికి అలంకరించనున్నారు. వీరి కుటుంబం ప్రతి ఏటా జాతరకు ముందు అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఈసందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జనార్ధన్‌స్వామి, ఆలయ ధర్మకర్త తబ్జుల ఆనందశెట్టి, ఆలయ కమిటీ సభ్యులు నారాయణరెడ్డి, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కేవి.పల్లె, జూన్ 2 ప్రభాతవార్తః



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి అందిస్తున్నారని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని వగళ్ల పంచాయతీలో రెండవ రోజు వగళ్ల కస్పా, హరి జనవాడ, జర్రావాండ్లపల్లె, బండకిందపల్లె గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ఇంటింటికి వెళ్లి గత నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఎవరెవరికి ఎంత లబ్ది చేకూరిందని వివరించారు. ప్రజల వద్ద నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు ద్వారా సత్వర పరిష్కరించాలని కోరారు. కార్య క్రమంలో సర్పంచి రెడ్డికాంతమ్మ,ఎంపీపీ ఈశ్వరమ్మ, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, మండల కన్వీనర్ వెంకట రమణారెడ్డి, డైరెక్టర్లు ప్రదీప్‌రెడ్డి, సుగుణమ్మ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, సతీష్‌రెడ్డి, యూత కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, ఎంపీటీసీలు, నాయకులు రామ కొండారెడ్డి, వెంకటసిద్దులు, రఘునాథరెడ్డి, తాతయ్య, మునెమ్మ ఖాదర్‌బాషా, హర్షవర్ధన్ రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారమే ధ్యేయం

పీలేరు, జూన్ 2 ప్రభాతవార్తః



శాశ్వత నీటి సమస్య పరిష్కారంలో భాగంగా పీలేరు పంచాయతీ ఆర్టీసీ నల్లగుట్టలో తాగునీటి పైపు లైను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఆయన పైపులైను పనులను పర్యవేక్షి ంచారు. తాను సర్పంచిగా బాధ్య త స్వీకరించిన తొలిరోజు నుంచి ప్రజల సమస్యల పరిష్కారంతో తనవంతు కషిచేస్తున్నానన్నారు. ఇందులో భాగంగా మొదట తాగునీరు, పారిశుద్ది పనులు, మురుగునీటి కాలువలు అభివద్ధి పనులపై దష్టిసారించానని అన్నారు. ఉన్న అవకాశాన్ని అందిపుచ్చుకుని తన వంతు బాధ్యతను ప్రజలకు అందిస్తున్నానన్నారు. అనంతరం వారపుసంతలో చాపల మార్కెట్ నిర్వహించుటకు రూములను పరిశీలించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవికుమార్ పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

దువ్వూరు, జూన్ 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కాన గూడూరు గ్రామంలో గత నెల 31వ తేదీ జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన గౌస్‌బాషా (30) అనే యువకుడు చికిత్స పొందుతూ శుక్ర వారం మృతి చెందినట్లు ఎస్సై రాఘవేంద్రరెడ్డి తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. 31వ తేదీన కానగూడూరు గ్రామం వద్ద కడప-కర్నూలు జాతీయ రహదారిపై జెరీనా, ఆమె కుమారుడు గౌస్‌బాషా మోటారు బైక్‌పై వెళ్తుండగా వెనక వైపు నుంచి అతివేగంగా కారు ఢీకొంది. దీంతో జరీనా ఆ రోజే మర ణించగా ఆమె కుమారుడు గౌస్‌బాషాకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కడపకు తరలించగా అక్కడ పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. తల్లీ కొడుకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామంలో విశాధఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి

దువ్వూరు, జూన్ 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కేసీ కాలువ, కుందూ నది పరివాహక ప్రాంతాల్లో వరి సాగు చేసే రైతులు తమకు అవసరమైన పచ్చిరొట్టె విత్తనాలైన జీలుగల కోసం ఈనెల 5వ తేదీ నుంచి రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. జీలుగలు అవసరమైన రైతులు తమ వన్-బి, సెల్‌ఫోన్ నెంబరుతో రైతు భరోసా కేంద్రానికి వెళ్లి ఎన్ని కేజీలు జీలుగలు అవసరమో నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ధర ప్రకారం కేజీ రూ.79 ఉండగా 50శాతం సబ్సిడీ పోను రైతు రూ.39.50 చెల్లించి జీలుగు తీసుకో వచ్చున్నారు. అవసరమైన రైతులు మాత్రమే ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## ఎఫ్‌సిఐలో ఉద్యోగానికి ఎంపికైన విశ్వనాథరెడ్డి


పెండ్లిమర్రి, జూన్ 2, ప్రభాతవార్త:

మండలంలోని చీమలపెంట గ్రామానికి చెందిన సిద్దంరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ గ్రేడ్-3 ఉద్యోగానికి ఎంపికయ్యాడు. మార్చి 5వ తేదీ జరిగిన రాత పరీక్షలు పాల్గొన్న నాగిరెడ్డి, రాజేశ్వరమ్మల కుమారుడు విశ్వనాథ్‌రెడ్డి శనివారం విడుదలైన ఫలితాలలో ఉద్యోగం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వనాథ్‌రెడ్డిని తల్లిదండ్రులతో పాటు గ్రామ ప్రజలు అభినందించారు.

## ఎవరైనా..! టోల్ గేటు రుసుము తీసుకొని వెళ్లాల్సిందే

### - పర్యాటకులు, అధికారులు, మీడియా, ఇతరులతో తరచూ గొడవలే
### - ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు

బి.కొత్తకోట, జూన్ 2, ప్రభాతవార్త:



పర్యాటక శాఖ పర్యాటకులకు స్వాగతం చెబుతుంటే బి.కొత్తకోట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ టోల్‌గేట్ లో పర్యాటకులకు జేబులు చిల్లులు పడే పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తోంది. ఆంధ్ర ఊటీగా పిలుచుకునే హార్సిలీహిల్స్ చూసేందుకు పేద వాళ్లకు సైతం వీలు కావడం లేదని టోల్‌గేటు భారంతో చిల్లులు పడుతున్నా యని పలువురు పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మునుపు హార్సిలీ హిల్స్ చూసేందుకు ధనికులు పేదవారు అనే బేధం లేకుండా వచ్చేవారు. ఇప్పు డు పర్యాటకులకు హార్సిలీహిల్స్ టౌన్‌షిప్ కమిటీ పర్యాటక శాఖలో మోయలేని భారం మోపుతుండడంతో పర్యాటకులు కొండను చూడలేకపోతు న్నామని వాపోతున్నారు. కొండ ఎక్కాలంటే ఘాట్ రోడ్డులో టోల్ గేట్లు రుసు ము భారీగా విధిస్తూ పర్యాటకులకు ఘాటెక్కిస్తున్నారు. దీనికి తోడు టౌన్ షిప్ కమిటీ నిర్ణయించిన రుసుములకు మించి టోల్ సిబ్బంది అనధికారికంగా పర్యాట కులకు వాత పెడుతున్నారు. తమ జేబులు నింపుకోవడానికి పర్యాటకుల జేబు లకు చిల్లులు పెడుతున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే ఎవరైతే నాకేంటి అడగడానికి మీరె వరు? మీరు కొండ ఎక్కాలంటే నేను చెప్పిన గేటు రుసుము కట్టాల్సిందే అని పర్యాటకులపై టోల్‌గేట్ సిబ్బంది దౌర్జన్యాలకు దిగుతున్నారు. కొండకు ఎక్కడ నుంచో ఎంతో ఆశతో చూడాలని పర్యాటక కేంద్రాన్ని వీక్షించాలని వస్తే వీరితో గొడవలె ఎందుకని వారు చెప్పింది వినాల్సిన పరిస్థితి పర్యాటకులకు ఏర్పడు తోంది. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా టోల్‌గేటు సిబ్బందిపై ఎలాం టి చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే టోల్‌గేట్ లో నేను చెప్పిందే శాసనం ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని టోల్ ేగట్ సిబ్బంది అంటుండడంతో పర్యాటకులు అధికారులకు ఏమీ చెప్పినా పట్టించు కోకపోవడంతో గేట్‌గేట్ సిబ్బంది ద్వారా అదికారులకు మామూళ్లు వెళ్తున్నాయనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. పర్యాటకులతో పద్దతిగా మాట్లాడి హార్సిలీహిల్స్ కొండ ఔన్నత్యాన్ని కాపాడండని పలువురు ఇటీవల టోల్‌గేట్ సిబ్బందికి నచ్చ జెప్పినా వారు మాత్రం వారి పద్ధతులు మార్చుకోవడం లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ చూపి టోల్‌గేట్‌లో అధిక రుసుములకు పాల్ప డుతున్న పర్యాట కుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్న టోల్ సిబ్బందిపై తగిన చర్యలు తీసు కోవాలని స్థానికులు, హార్సిలీహిల్స్ క్షేమం కోరేవారు డిమాండ్ చేస్తున్నారు. అలా జరగని పక్షంలో కొండకు వచ్చే పర్యాటకులరాక తగ్గిపోయే ప్రమాదం ఉందని ఇప్పటికైనా కలెక్టర్ పర్యాటక శాఖ ఉన్నతాధికారులు చొరవ తీసుకొని హార్సిలీహిల్స్ టోల్ గేట్‌లో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలించి అక్రమాలకు పాల్ప డుతూ పర్యాటకులపై దౌర్జన్యాలకు దిగుతున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, పర్యాటకులు కోరుతున్నారు.

## మదర్‌థెరిస్సా ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం

వేంపల్లె, జూన్ 2, ప్రభాతవార్త :



వేంపల్లెలోని మదర్‌థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. శుక్రవారం వేంపల్లె బజాజ్ టూవీలర్ షోరూం మేనేజింగ్ డైరె క్టరు డాక్టర్ షేక్ ఇబ్రహీం తనయుడు మహమ్మద్ అయాన్ 3వ పుట్టినరోజు వేడుకలను అనాథ వృద్ధుల మధ్య ఘనంగా నిర్వహించారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ప్రతి ఏటా ఇక్కడికి వచ్చి అన్నదానం నిర్వహిస్తామని దాతలు తెలిపారు.

## అభ్యంతరాలుంటే తెలపండి

పులివెందుల, జూన్ 2, ప్రభాతవార్త :

ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు కోసం అర్హుల జాబితాపై అభ్యంతాలుంటే తెలియజేయాలని ఉద్యానశాఖ అధికారి రాఘవేంద్రారెడ్డి తెలిపారు. ఇటీవల దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి ఈ జాబితాను రైతు భరోసా కేంద్రాలలో సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించామన్నారు. అభ్యంతరాలున్న రైతులు ఆర్బీకేలలోని అధికారుల దృష్టికి తేవాలన్నారు.

## అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడు చేపడతారు?

### న్యాయసమీక్ష పేరుతో కాలయాపన తగదు

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య

రాజంపేట అర్బన్, జూన్ 2 ప్రభాతవార్త




అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం పనులను జాప్యం చేయడం తగదని న్యాయ సమీక్ష పేరుతో కాలయాపన చేయడం సరికాదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి ఒకటిన్నర సంవత్సరం అవుతున్నా ఇంకా పనులు ప్రారంభించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇసుక మాఫీయానే ప్రాజెక్టు కొట్టుకుపోవడానికి ప్రధాన కారణమన్నారు. నేటికి వరద బాధితులకు ఒక్క ఇళ్లు కూడా పూర్తి చేయకపోవడం దారుణమన్నారు. ఇసుకాసురుల దన దాహానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోకపోవడం శోచణీయమన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ యేడాది ఆయకట్టుకు నీరులేకుండా పోతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇకనైనా పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, నియోజకవర్గ కార్యదర్శి శివరామకృష్ణదేవర, సహాయ కార్యదర్శి ఎంఎస్ రాయుడు, పట్టణ కార్యదర్శి సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని వ్యక్తిపై చిట్టింగ్ కేసు నమోదు

నందలూరు, జూన్ 2 ప్రభాతవార్త

నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె గ్రామం అవరపల్లెకు చెందిన పల్లె శివశంకర్‌రెడ్డి కుమారుడు పల్లె గ్రీష్మంత్‌రెడ్డి అనేవ్యక్తిపై అన్నమయ్య జిల్లా గుర్రంకొండ, చిన్నమండెం, పీలేరుకు చెందిన నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తానని వారివద్ద నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు వచ్చిన అభియోగాల మేరకు పల్లె గ్రీష్మంత్‌రెడ్డిపై సెక్షన్ 420, 506 కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెన్నకేశవ తెలిపారు.

## ఎపి టూరిజం డైరెక్టర్‌గా ప్రమాణం స్వీకారం చేసిన యర్రపురెడ్డి అజంతారెడ్డి

సుండుపల్లి, జూన్ 02ప్రభాతవార్త:



మండలానికి చెందిన మాజీ ఎంపిపి వై. అంజతారాణి విజయవాడ ఎపి టూరిజం కార్యాలయంలో ఎపి టూరిజం ఛైర్మెన్ వరప్రసాద్‌రెడ్డి, ఎండి కన్నబాబు వారి సమక్షంలో ఎపి టూరిజం డైరెక్టర్‌గా యర్రపురెడ్డి అజంతారాణి ప్రమాణ స్వీకారం చేశారు. ఈమె సేవలు ముఖ్య మంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి ఎంపి టూరిజం డైరెక్టర్‌గా నియమించారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఛైర్మెన్ వరప్రసాద్‌రెడ్డి, ఎండి కన్నబాబులు ఎపి టూరిజం డైరెక్టర్ యర్రపురెడ్డి అజంతారెడ్డిని ఘనంగా సత్కరించారు.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్రాలయంలో ఘనంగా రాహుకాల పూజకాల పూజలు



రాయచోటి టౌన్, జూన్ 02ప్రభాతవార్త:

పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డివి రమణారెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు క్రిష్ణయ్య స్వాములు శ్రీ భద్రకాళి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా రాహుకాల పూజల విశిష్టత గురించి అర్చకులు భక్తులకు తెలియజేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

## జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలి :

### కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి, జూన్ 2 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ గిరిషా పి.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ విసి హాల్లో బాల కార్మికుల డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిల్లలను కార్మికులుగా మార్చకుండా తల్లి తండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. తరచూ తనిఖీలను నిర్వహిస్తూ బాలలను పనిలో పెట్టుకున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జూన్ 1 నుండి 30వ తేది వరకు జిల్లాలో బాల కార్మికులను గుర్తించి వారిని రీహ్యాబిటేషన్ చేయుడంతో పాటు బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యాజమాన్యాలపై కేసు నమోదు చేయాలనీ ఆదేశించారు.

**కార్మికులకు కనీస వేతనం నిర్ధారించాలి:**

ప్రభుత్వ శాఖల యందు పని చేయు ఎన్‌ఎంఆర్ మజ్దూర్ కార్మికులకు కనీస వేతనం నిర్ధారించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతలో ప్రభుత్వ శాఖలయందు పని చేయు కార్మికులకు, నైపుణ్యం కలిగిన కార్మికులకు రూ. 570, సెమీ స్కిల్డ్ రూ.538, అన్ స్కిల్డ్ రూ.499, అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలో ఎన్ ఎం ఆర్, మజ్దూర్ కార్మికులకు, నైపుణ్యం గల వారికి రూ.605, సెమీ స్కిల్డ్ రూ.562, అన్ స్కిల్డ్ రూ.522 కనీస వేతనం వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో డిస్ట్రిక్ట్ లేబర్ డిపార్ట్మెంట్ ఇన్చార్జ్ అధికారి డివి రంగరాజు, ఇరిగేషన్ ఎస్.ఈ కృష్ణ మూర్తి, ఎపిఎస్పిడి.సి.ఎల్ ఎస్.ఈ. చంద్ర శేఖర్ రెడ్డి, ఆర్ డబ్ల్యు.ఎస్ ఎస్.ఈ.ప్రసన్న కుమార్, డి.ఆర్.డి.ఎ పి.డి సత్యనారాయణ, డిపిఓ ధనలక్ష్మి, డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఉమామహేశ్వరమ్మ, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకట సుబ్బమ్మకు పలువురి పరామర్శ

కడప కార్పొరేషన్, జూన్ 2, ప్రభాతవార్త:



వైసీపీ కాంగ్రెస్ పార్టీ కడప నగర మహిళా అధ్యక్షురాలు తెలుగు పులి వెంకట సుబ్బమ్మకు కంటి శస్త్ర చికిత్స (అపరేషన్) ను వైద్యులు చేశారు. విషయం తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు, ఆత్మీయులు, బంధువులు, స్నేహితులు ఆమెను పరామర్శించారు. కడప జిల్లా వైసీపీ సీనియర్ మహిళా నాయకురాలు టీపీ వెంకట సుబ్బమ్మ గత 35 సంవత్సరాల నుంచి వైఎస్ కుటుంబానికి విధేయురాలిగా ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తోందని వైకాపా నాయకులు పేర్కొన్నారు. పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ముందుంటూ మహిళలందరికీ ఆదర్శంగా ఉంటోందని కితాబి చ్చారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నజీర్, టీడీపీ నాయకులు అకాజాన్ టీపీ వెంకట సుబ్బమ్మ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసు కున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# సభాస్థలి నిర్మాణానికి శ్రీకారం

తంబళ్లపల్లె, జూన్ 2, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సభాస్థలి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. శుక్రవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి కార్యాలయ ఆవరణలో రూ.4లక్షలతో సభాస్థలి శరవేగంగా నిర్మాణానికి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అశోక్ నిర్మాణ ప్రణాళికలను సిద్ధం చేశారు. గతంలో మండల స్థాయి సమావేశాలు నిర్వహణకు వందల సంఖ్యలో హాజరయ్యే మహిళలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు. ఈ సమస్యను స్థానిక మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. ఈ సభాస్థలి నిర్మాణంతో మండల స్థాయి సమావేశాలు ఇక్కడే సజావుగా నిర్వహించుకోవచ్చని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి విలేకరులకు తెలిపారు. ఆయన వెంట మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కరీం, మెకానిక్ మాధవరెడ్డి ఉన్నారు.

# యువగళం పేరుతో జనాల్లో గరళం నింపుతున్న లోకేష్

ప్రొద్దుటూరుఅర్బన్ జూన్ 2, ప్రభాతవార్త



ప్రొద్దుటూరులో యువ గళ పేరు తో తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నారా లోకేష్ జనాలలో గరళం నింపడానికి ప్లాన్ చేశారని పద్మశాలియ కార్పొ రేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి విమర్శించారు. మహా మహులు ఉన్న టీడీపీ ప్రొద్దుటూరు పార్టీ ఆయన పాదయాత్రను విజయవంతం చేసుకోలేక పోయారని కేవలం సెల్ఫీలకు మాత్రమే పరిమితం అయ్యారని, ప్రజలలో జగన్ అన్నకు ఉన్నటువంటి స్థానం లోకేష్ కు లేదని,ఉట్టి కి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరింది అన్నట్లు 2014 లో చెప్పిన 600 వాగ్దానాలను గంగలో తొక్కి మళ్ళీ ప్రజలను మోసం చేయడాప్రయత్నిస్తున్నారన్నారు. 2014 లో తమరి తండ్రి ఇచ్చిన ఇల్లు ఏదీ? మగ్గం గుంత ఏదీ,? షెడ్ ఎది? షెడ్ కి కరెంట్ ఏది? 2019 లో జగన్మోహన్ రెడ్డి వచ్చాక ఆయన ఇస్తున్న పెట్టుబడి సాయం, నేతన్న నేస్తం సంక్షేమ పథకాలలో ని గరిష్ట మొత్తం 24000 ప్రతి సంవత్సరం నేతన్న ల జీవితాన్ని ప్రగతి ప్రధాన నిలిపారన్నారు. బాబు పాలనలో జరిగినట్లు నేతన్నల ఆత్మహత్యలు ఆగిపోయాయని. దేశం లో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా ఈ రోజు ఆంధ్రప్రదేశ్ లో మహిళా సాధికారత జరుగుతోందన్నారు. నువు చేసే పాదయాత్ర జస్ట్ మీ బరువు తగ్గించుకునేందుకు లేదా టైం పాస్ కు చేస్తూన్నట్లు ఉంది కాబట్టి అలాగే కానివ్వండి, కానీ ప్రజలను మాత్రం మోసం చేయడానికి ఉపయోగించుకోవద్దన్నారు. పట్టణంలో అభివృద్ధి పరుగులు ఏవిధంగా పెడుతున్నదీ టీడీపీ బ్యాచ్‌కి కనిపించదని, ఎప్పుడూ స్థాని కంగా మా శాసనసభ్యుడు రాచమల్లు అన్న ను విమర్శించడం , తన వ్యాపారం చేసుకుంటూ రాజకీయ లకు సంభందం లేని కిరణ్ అన్న ను దూసిచడం తప్ప వేరే ఏ కార్యక్రమం కూడా ప్రజల మనసులను గెలుచుకోవడానికి పాటు పడటం లేదని, మీకు 2024 లో నే కాదు జగన్ అన్న ఉన్నంత వరకు కూడా అధికారం రాదన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీశ్రీ ఓసూరమ్మ తిరునాల

## ఏడు గ్రామాల్లో కొనసాగుతున్న అమ్మవారి ఊరేగింపు

చిట్వేలి, జూన్ 2 ప్రభాతవార్త



చిట్వేలి మండల పరిధిలోని మైలపల్లె పంచాయతి గుంజననది తీరాన వెలసి ఉన్న శ్రీశ్రీ ఓసూరమ్మతల్లి తిరునాల మహోత్సవం శుక్రవారం ఉదయం నుంచి ఆయా గ్రామ ప్రజలు ఘనంగా ప్రారం భించారు. శుక్రవారం ప్రారంభమై ఆది వారం వరకు 3 రోజుల పాటు నిర్వహించే ఈ తిరునాల మహోత్సవం ఎం.రాచ పల్లె, మైలపల్లె, అరుంధతివాడ, ఎం.వడ్డిపల్లె, ఎం.గొల్లపల్లె, నడింపల్లె, బుట్ట వారిపల్లెలను కలుపుకుని ఏడు గ్రామాల అమ్మవారు ఊరేగింపుగా వెళతారు. పెద్దలు, మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి వస్త్రాలు, గాజులు, పసుపు కుంకుమ, కాయ కర్పూరాలను సమరి ్పంచి భక్తితో తమ మొక్కులను తీర్చుకుంటారు. కోరిన కోర్కెలు తీర్చేదైవంగా భావించే శ్రీశ్రీ ఓసూరమ్మ తిరునాల మహోత్సవం ప్రతియేడాది సంబంధిత గ్రామాల ప్రజలు సమైక్యంగా పెద్దఎత్తున నిర్వహించడం ఇక్కడ పరిపాటి. చివరి రోజున ఆదివారం నాడు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున వచ్చి అమ్మవారిని దర్శించుకోనున్నారు. అన్నదానాలను, సాంస్కృతిక కార్యక్రమాలను చివరిరోజున పెద్దఎత్తున నిర్వహిస్తారు.

# మృతదేహంపై అత్యాచారం (నెక్రోఫిలియా) నేరం కాదు

## - కర్ణాటక హై కోర్టు

బద్వేలు లీగల్, జూన్ 02 ప్రభాతవార్త :

కర్ణాటక హై కోర్టు తాజాగా నెక్రోఫిలియా కేసు విచారణలో ఐపిసి సెక్షన్-375 క్రింద అత్యాచారానికి పాల్పడిన (నెక్రోఫిలియా) భారతీయ శిక్షాస్మృతి లోని అనగా నేరాల పరిధి లోనికి రాదని ధర్మాసనం పేర్కొంటూ సంచలన తీర్పునిచ్చింది. ఈ సెక్షన్ క్రింద మృతదేహాన్ని వ్యక్తి లేదా మనిషి అని పిలువలేమని, కావున నెక్రోఫిలియాను నేరంగా భావింపలేమని హై కోర్టు తెలిపింది. 21 ఏళ్ల యువతిని హత్య చేసిన తరువాత ఆమె మృతదేహంపై లైంగిక వేధింపులకు పాల్పడినందుకు అత్యాచారం ఆరోపణల నుండి ఓ వ్యక్తిని హై కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. జస్టిస్ బి.వీరప్ప మరియు జస్టిస్ టి.వెంకటేష్ నాయక్ డివిజన్ బెంచ్ రంగారావు అనే దోషి దాఖలు చేసిన అప్పీలును పాక్షికంగా అనుమతించి సెక్షన్-376 క్రింద శిక్షను రద్దు చేస్తూ అతని హత్యా నేరాన్ని కోర్టు సమర్థించి ట్రయల్ కోర్టు విధించిన జీవిత ఖైదును మాత్రం నిర్ధారించింది. భారత శిక్షాస్మృతిలోని 375, 377 లోని నిబంధనలను పరిశీలిస్తే మృతదేహాన్ని మనిషిగా లేదా వ్యక్తిగా పిలువలేమని కూడా సుస్పష్టం చేస్తూ సెక్షన్-375, 377 లోని నిబంధనలు వర్తించవని, ఇలాంటి చర్యలకు సంబంధించి శిక్షించడానికి చట్టాన్ని సవరించడం లేదా అమలు చేయడం గురించి ఆలోచించాలని బెంచ్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. నెక్రోఫిలియాను నేరంగా పరిగణిస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టానికి సవరణలు చేయాల్సిన సమయం ఆసన్నమైనదని కర్ణాటక హై కోర్టు ఇటీవలి ఉత్తర్వులలో అభిప్రాయపడుతూ ఐపిసి సెక్షన్-377 ను సవరించాలని లేదా నెక్రోఫిలియాను నేరంగా పరిగణించేందుకు ప్రత్యేక శిక్షా స్మృతిని ప్రవేశపెట్టాలని కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ప్రాసిక్యూషన్ కథనం మేరకు నిందితుడు జూన్ 25, 2015న 21 ఏళ్ల యువతిని మెడ కోసి హత్యకు పాల్పడి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విచారణలో నిందితున్ని అరెస్ట్ చేసిన పోలీసులు ఆ తరువాత అతనిపై ఛార్జి షీటు దాఖలు చేసినంతట న్యాయస్థానం సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ అప్పీలులో ఆరోపించిన చర్య నెక్రోఫిలియా తప్ప మరొకటి కాదని పైన పేర్కొన్న చర్యను శిక్షించే నిర్దిష్ట నిబంధన ఐపిసి లో లేదని వాదన అనంతరం దీనిపై న్యాయస్థానం పూర్వాపరాలను పరిశీలించి పై విధంగా తీర్పును వెలువరిస్తూ ఇందు విషయమై ప్రత్యేక శిక్షా స్మృతిని ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

# తంబళ్లపల్లె ఐటీఐ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా నాగరాజు

తంబళ్లపల్లె, జూన్ 2, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె శ్రీటీఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ఐటీఐ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా మద్దిలేటి నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాసులరెడ్డి పుంగనూరు ఐటీఐకి బదిలీ కాగా అక్కడ పని చేస్తున్న నాగరాజు బదిలీపై తంబళ్లపల్లె వచ్చారు. ఆయన గతంలో తంబళ్లపల్లె ఐటీఐలో 1992 నుంచి 1999 వరకు ఏటీవోగా అనంతరం పదో న్నతిపై డీటీవోగా పుంగనూరు ఐటీఐలో 2011 నుంచి 2014 తదుపరి ట్రైనింగ్ ఆఫీసర్‌గా పదోన్నతిపై అనంతపురం ఐటీఐలో మూడేళ్ల పిదప వైస్ ప్రిన్సిపల్‌గా పుంగనూరు ఐటీఐలో నేటి వరకు కొనసాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనకబడిన తంబళ్లపల్లె అభివృద్ధి కోసం టీఎన్ కుటుంబం ఇక్కడ ఐటీఐ ఏర్పాటు చేస్తే వేలాది మందికి జీవనోపాధి కల్పించినట్లు చెప్పారు. ఇక్కడే జన్మించి ఇక్కడే వైస్ ప్రిన్సిపల్‌గా పని చేయడం సంతోషంగా ఉందని అయితే అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ధీమా వ్యక్తం చేశారు. తొలుత ఐటీఐలోని అధ్యాపక బృందం ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నాగరాజుకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎయిడ్స్ మహమ్మారిపై అవగాహన పొందండి

## - శ్రీనివాసులు..

తంబళ్లపల్లె, జూన్ 2, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని మారుమూల గ్రామాల్లోని ప్రజలు ఎయిడ్స్ వ్యాధిపై పూర్తి స్థాయిలో అవగాహన పొందాలని కృషి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు హితవు పలికారు. శుక్రవారం పరసతోపు పంచాయతీ ఏటిగడ్డపల్లిలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో కృషి సంస్థ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ, టీబీ, ఇతర సుఖ వ్యాధులపై వైద్య శిబిరం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ మాట్లాడుతూ ప్రజల్లో ఈ సుఖ వ్యాధులు ఎలా సంక్రమిస్తాయి, వ్యాధి లక్షణాలు, వ్యాధి నివారణ మార్గాల గురించి కూలంకషంగా వివరించారు. అనంతరం క్యాన్సర్ స్క్రీనింగ్‌పైన అవగాహన కల్పించారు. తదుపరి హెచ్‌ఐవీ స్క్రీనింగ్ పరీక్షలు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో కృషి సంస్థ ఓఆర్ డబ్ల్యూ కళావతి, ఏఎన్ఎం చంద్ర నాగమ్మ, ఎంఎల్‌సీలు కీర్తి, కవిత, ఎఫ్‌ఈఎస్‌లు శ్రీదేవి, సునీత, ఆశా కార్యకర్తలు జ్యోతి, శంకరమ్మ గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేడు ఎదమీటిన రాగాలు పుస్తకావిష్కరణ..

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 2, ప్రభాతవార్త:

కళాభారతి, నాటక సంస్థ, చదువుల సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీ కాశ్మ వరపు వెంకట సుబ్బయ్య రచించినటువంటి ఎదమీటిన రాగాలు పుస్తకాన్ని ప్రొద్దుటూరు మున్సిపల్ పార్కు, ఎదురువీధిలో ఉన్న శ్రీకోదండ రామస్వామి కల్యాణ మండం నందు ఆవిష్కరించనున్నట్లు కళాభారతి సంస్థ కార్యదర్శి కొత్తపల్లి శ్రీను, చదువుల సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డి.కె.చదువుల బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా అవధాన కవి డా.నరాల రామారెడ్డి, ఏపీ అధికార భాషా సంఘం సభ్యులు తవ్వా వెంకటయ్య, ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, (యోవేవీ లలిత కళల విభాగం), కవి ఎ.సి.దస్తగిరి, కథారచయిత తవ్వా ఓబులరెడ్డిలు హాజరవుతారని సాహితీవేత్తలు, సాహిత్య అభిమానులు, కళాకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# వెయిట్‌లిఫ్టింగ్‌లో సత్తా చాటిన రవిశంకర్

కమలాపురం, జూన్ 2, ప్రభాతవార్త:



స్థానిక కమలాపురంలోని సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ పీజీ కళాశాలలో బీకాం 2వ సంవత్సరం చదువుతున్న విద్యార్థి రవిశంకర్ ఉత్తం ప్రదేశ్ లక్నోలో మే 25 నుంచి జూన్ 3 వరకు జరుగుతున్న ఖేలో ఇండియా యూనివర్శిటీ పోటీల్లో పాల్గొని జూన్ 1వ తేదీ వెయిట్ లిఫ్టింగ్‌లో బ్రాంజ్ మెడల్ గెలుపొందారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సీవీ రాజ గోపాల్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ బి.నరహరి, జిమ్ కోచ్ సుమన్ ప్రత్యేకంగా విద్యార్థి రవిశంకర్‌కు అభినందనలు తెలిపారు.

# నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన పఠాన్ అలీఖాన్

కమలాపురం, జూన్ 2, ప్రభాతవార్త:



కమలాపురం మండలం తహసీల్దార్‌గా శుక్రవారం పఠాన్ అలీఖాన్ బాధ్యతలు చేపట్టారు. ఆయన చెన్నూరు నుంచి కమలాపురం బదిలీ అయ్యారు. ఇక్కడ పని చేస్తున్న నారాయణరెడ్డి సి.కె.దిన్నెకు బదిలీపై వెళ్లారు.

# చంద్రబాబు మేనిఫెస్టోతో ఆడపడుచులలో ఆనందం

## - ఆడపడుచుల అభ్యున్నతికి బాబు ప్రాధాన్యం

కమలాపురం, జూన్ 2, ప్రభాతవార్త:



చంద్రబాబునాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెదేపా జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా అన్నారు. రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడు వేదికగా విడుదల చేసిన మేనిఫెస్టోలో మహిళల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత కల్పించారని స్థానిక తెదేపా కార్యాలయంలో మహిళల ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా 6వ వార్డు కౌన్సిలర్ రెహానా, తెదేపా మహిళా విభాగం నాయకురాలు భాగ్యలక్ష్మి 19వ వార్డు కౌన్సిలర్ బాబుచాన్, మోదీన్‌బీలు మాట్లాడుతూ ఆడపడుచుల ప్రగతికి చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు రూ.1500, తల్లికి వందనం పథకం కింద పాఠశాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి రూ.15వేలు ప్రకటించడం సాహసోపేతమైన చర్య అన్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితమని హామీ ఇవ్వడంపై మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, రాము, శంకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, నవీన్, ఈశ్వర్‌రెడ్డి, ఐటీడీపీ ఛాంపియన్ అబ్దుల్ నబీ, టీఎన్‌టీయూసీ హుసేన్ ఖాన్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

# అత్యున్నత అధికారులను కలిసిన వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్

వైవీయూ జూన్ 2, ప్రభాతవార్త



యోగి వేమన విశ్వవిద్యాలయం సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ అడ్వైజర్ అజయ్ కల్లం, ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూనం మాల కొండయ్య , రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె. హేమచంద్ర రెడ్డి హామీ ఇచ్చారు. విశ్వవిద్యాలయ నూతన ఉప కులపతి ఆచార్య చింతా సుధాకర్ శుక్రవారం విజయవాడలో రాష్ట్ర ఉన్నతాధికారులను నలుగురిని విడివిడిగా కలిశారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి వైవియు ఉపకులపతిగా నియమిం చినందుకు ఆచార్య చింతా సుధాకర్ పుష్పగుచ్చాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. వైవియూకు రావలసిన నిధులు విడుదల చేయాలని, భవిష్యత్తు విశ్వవిద్యాలయ ప్రగతి కోసం నిధులు ఇచ్చి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. సరికొత్త ప్రణాళికలతో విశ్వవిద్యాలయ ప్రగతి పరుగు లెక్కించాలని, నిధులు సకాలంలో అంద జేస్తామని వారు హామీ ఇచ్చారు. బోధన, పరిశోధన, పరిపాలనలో మీకున్న అనుభవాన్ని ఉపయోగించి విశ్వ విద్యాలయాన్ని అత్యున్నత స్థానంలో నిలబెట్టా లని సూచించారు. వైవియూ ఉప కులపతి వెంట కులసచివులు ఆచార్య వై .పి. వెంకటసుబ్బయ్య, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్.ఈశ్వర్ రెడ్డి ఉన్నారు.

# లోకేష్ తనపై చేసిన ఆరోపణలు సత్యదూరం

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు జూన్ 2, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు యువ గళం పాదయాత్రలో లోకేష్ తనపై చేసిన ఆరోపణలు సత్యదూరమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కొట్టి పారే శారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ ఛాంబర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తనపై చేసిన ఆరోపణలపై స్పందించారు. టిడిపి నాయకులు చేస్తున్న ఆరో పణలపై గతంలో సిబిఐ విచారణను కోరిన సంగతి గుర్తు చేశారు. టిడిపి నాయకులు కోరుకుంటే దీనిపై కోర్టులో అఫిడవిట్ వేసేందుకైనా సిద్ధమన్నారు. లోకేష్ యువగళం పాదయాత్రను ప్రొద్దుటూరులో అడ్డుకునేందుకు ప్రయ త్నించామని ఆరోపించడం సమంజసం కాదన్నారు ప్రొద్దుటూరు నియోజక వర్గంలో వందల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నా కనీసం మూడు లక్షల రోడ్డు వేయలేదనడం లోకేష్ అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. చంద్రబాబు ఇల్లు లేని నిరుపేదకు ఏ ఒక్కరికి ఇంటి పట్టా ఇవ్వకపోతే తాము 24 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. మున్సిపల్ 100 కోట్ల నిధులను కాజేశారనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు రెండు లక్షల కోట్లు నేరుగా లబ్ది చేకూరిస్తే రాష్ట్రం శ్రీలంక అయితే అంతకన్నా ఎక్కువగా సంక్షేమ పథకాలతో నగదును చంద్ర బాబు ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తే రాష్ట్రం క్యూబా అవుతుందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని మేధావులు మీ హామీలను సమర్థిస్తారా చంద్రబాబు అని నిలదీశారు ముఖ్యంగా నమ్మకం కోల్పోయిన చంద్రబాబు హామీలను ప్రజలు విశ్వసిస్తారా అని ప్రశ్నించారు. ఆర్బికే టాక్స్ అని ఆరోపణలు చేసే ముందు ఏ ఒక్కరైనా తమవల్ల అన్యాయానికి గురి అయ్యామని ఫిర్యాదు చేసి ఉంటే మీడియా ముఖంగా స్పష్టం చేయగలరా అని టిడిపి నాయకులను నిలదీశారు. తనను మాజీ ఎమ్మెల్యేను చేస్తామన్న టిడిపి నాయకుల వ్యాఖ్యలపై స్పందిస్తూ మాజీ ఎమ్మెల్యే కావాలన్నా తాజా మంత్రి కావాలన్నా ప్రజలు దేవుడు నిర్ణయిస్తారని, ఏదిఏమైనా తన జీవితం నిత్యం ప్రజాసేవకే అంకిత మని స్పష్టం చేశారు.

# సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమమే : వై.శ్రీనివాసరెడ్డి

తంబళ్లపల్లె, జూన్ 2, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు వై.శ్రీనివాసులరెడ్డి హెచ్చరిం చారు. శుక్రవారం రాష్ట్ర ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ ఉద్యోగులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక బకాయిలు, సీపీఎస్ రద్దు, ప్రతి నెలా 1వ తేదీ జీతాలు చెల్లించే విధంగా చట్టం చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్, డీఏ బకాయిలు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ సొమ్ములకు భద్రత తదితర 9 డిమాండ్లతో పాటు సుమారు 200 డిమాండ్లు నెరవేర్చా లన్నారు. ఈ విషయమై 4 సంవత్సరాలుగా ప్రభుత్వానికి విన్నవిస్తూన్న ఇప్ప టికీ నెరవేర్చకపోవడం ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసిందన్నారు. జిల్లా కార్యదర్శి గురుప్రసాద్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం వంద లాది ఉద్యోగులు రిలే దీక్షలలో పాల్గొంటున్నారని ప్రభుత్వం ఆర్థిక న్యాయం చేస్తుందని ఉద్యోగులు ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు ప్రభుత్వం తరుపున ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి న్యాయమైన ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు రమణారెడ్డి, ట్రెజరర్ సుధాకర్ రాజు, తాలూకా సహాధ్యక్షులు సరస్వతి, రమణయ్య, శంకర్, వైస్ ప్రెసిడెంట్ హేమంత్‌కుమార్, వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ రెవెన్యూ శాఖ, ఆర్అండ్‌బీ, గ్రామ వార్డు సచి వాలయ ఉద్యోగులు, వీఆర్వోలు ఈ రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

# పశు విజ్ఞాన బడిలో రైతులకు అవగాహన..

కలికిరి, జూన్ 2, ప్రభాతవార్త:



ఏపీ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా ప్రతి వారం నిర్వహించనున్న పశు విజ్ఞాన బడి అనే కార్యక్రమం శుక్రవారం మున్నేళ్లపల్లె గ్రామం, కలికిరి మండలం నందు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆవులకు పిడుదుల నివారణ మందు పిచికారి, దూడలకు నట్టల నివారణ మందు పంపిణీ, గర్భకోశ వ్యాధులు చికిత్స ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఆకస్మిక తనిఖీలో భాగంగా డా.రమణయ్య సంయుక్త సంచాలకులు స్టైట్ల్ విశాఖపట్నం వారు మున్నేళ్లపల్లెకు విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏపీ పశు సంవర్ధకశాఖ ద్వారా నూతనంగా ప్రవేశ పెడుతున్న వైఎస్ఆర్ పశు భీమా గురించి రైతులకు వివరించారు. రూ.30వేలు బీమాకు గాను బీపీఎల్/ఎస్సీ/ఎస్టీ రైతులు 3సంవత్సరాలకు మొత్తంగా రూ. 384, ఏపీఎల్ రైతులు రూ.960 కడితేచాలన్నారు. గొర్రెలు, మేకలు, పందులకు ఒక్కింటికి 3 సంవత్సరాలకు రూ.75 చొప్పున కట్టుకుంటే చాల న్నారు. ఇది కాకుండా గడ్డి కత్తిరించే యంత్రాల ఉపయోగాల గురించి రైతు లకు వివరించారు. డా.గిరినాథరెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆవులలో పొదుగు వాపు వ్యాధి వల్ల కలిగే నష్టాలు వాటి నివారణ చర్యల గురించి వివ రించారు. ఆర్శ రైతు ఆశ్వక్ అహ్మద్ మాట్లాడుతూ తను సాగుచేస్తున్న వివిధ రకాల గడ్డి రకాలు వాటి ఉపయోగాల గురించి రైతులకు వివరించారు. కార్య క్రమంలో పశువైద్య సహాయకులు వాసుదేవరెడ్డి, రజనమ్మ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# శ్రీమూలస్థానమ్మ జాతరలో రికార్డు డ్యాన్సులు నిషేధం

## - ఎస్పై ఎస్.కె.రహీముల్లా

కలికిరి, జూన్ 2, ప్రభాతవార్త:



మండలంలోని గుండ్లూరు గ్రామ పంచాయతీలో గ్రామ దేవతగా వెలసిన శ్రీమూలస్థానమ్మ అమ్మవారి జాతరలో రికార్డు డ్యాన్సులు నిషేధించినట్లు కలికిరి ఎస్పై ఎస్.కె.రహీముల్లా పేర్కొన్నారు. శ్రీ మూలస్తానమ్మ అమ్మవారి జాతర ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు జరుగనుంది. శనివారం సిద్దపూజ, ఆదివారం చాందినీ బండ్లు, సోమవారం కల్లిపాటు కార్యక్రమాలు జరగనున్నాయి. దీంతో శుక్రవారం ఎస్పై మూలస్థానమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం చాందినీ బండ్లు కట్టే భక్తులతో సమావేశం నిర్వహించారు. చాందినీ బండ్లు కట్టే వారు తప్పకుండా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. చాందినీ బండ్ల వద్ద ఎలాంటి రికార్డు డ్యాన్సులు నిర్వహించకూడదన్నారు. జాతర ప్రశాంతంగా జరిగేందుకు చాందినీ బండ్లను కట్టే భక్తులు, స్థానిక ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పై కోరారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్ చొరవతో మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, జూన్ 2, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ వంకగడ్డపల్లిలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి తిమ్మారెడ్డి చొరవతో గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది. గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తడంతో స్థానిక సర్పంచ్, కార్యదర్శి ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వేణుగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. డీఈ ఆదేశాల మేరకు జేజేఎం నిధులతో రక్షిత మంచినీటి బోరు వేయడం జరిగింది. బోరులో మంచినీరు పుష్కలంగా పడడంతో పంచాయతీ నిధులతో కొత్త మోటారు అమర్చి మంచినీటి సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది. ప్రత్యేక చొరవ చూపి గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి : ఎంపీపీ

వీరబల్లి జూన్ 02, ప్రభాతవార్త



రైతుల అభివృద్ధి కోసం జగనన్న ప్రభుత్వం ఎం తో కృషి చేస్తుందని ఎంపీపీ గాలి వీటి రాజేంద్రనాథ్ రెడ్డి తెలి పారు. శుక్రవారం మండల కేంద్ర సమీపంలో కస్తూరిబా బాలికల పాఠశాల దగ్గర నిర్మిస్తున్న రైతుల ఉత్పత్తి సేకరణ కేంద్రానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్పత్తి సేకరణ కేం ద్రాన్ని త్వరిత గతిన పూర్తిచేసి రైతులకు ఉపయోగపడాలన్నారు. రైతుల కోసం జగనన్న ప్రభుత్వం శాయ శక్తుల కృషి చేస్తున్నదని వారి ఆర్థిక అభివృద్దే ఆయన ధ్యేయం అన్నారు. ప్రభుత్వము రైతుల కోసం రూ.15 లక్షలతో కోల్డ్ స్టోరేజ్ నిర్మించు కోవడానికి మంజూరు చేయడం జరిగింది. ఈ విధంగా రైతుల కోసం జగనన్న ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నది అన్నారు. మండల వైసీపీ యువ నాయకులు వీర నాగిరెడ్డి మాట్లా డుతూ ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసు కోవాలని ఆయన చెప్పారు అనంతరం ద్వమ పిడి సత్యనారాయణ మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల వినియోగ కేంద్రాన్ని త్వరతి గతిన పూర్తి చేసి రైతులు ఈ కేంద్రాన్ని ఉపయోగించు కోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపిఎం ఖాదర్ వలీ, రైతుల ఉత్పత్తి దారుల సంఘం మండల నాయకుడు సుబ్బరామరాజు, వెలుగు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

వీరబల్లి జూన్ 02, ప్రభాతవార్త

రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి నేడు వీరబల్లి మండలానికి విచ్చేయనున్నారు. ఇటీవల వంగిమల్ల పెద్దూరు కస్పాలో ఎల్లమ్మ దేవాలయం నూతనంగా నిర్మించడం జరిగింది. ఆ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే తోపాటు జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో వాలంటీర్లకు జరగబోయే సన్మాన కార్య క్రమంలో మీరు పాల్గొంటారు. కాబట్టి మండలంలోనిపార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనాలని ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజలు

## నేడు విగ్రహ ప్రతిష్ట ...ధ్వజస్తంభం నిర్మాణం

వీరబల్లి జూన్ 02, ప్రభాతవార్త



మండలంలోని వంగిమల్ల కస్పాలో ఇటీవల నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ నివాసి అయిన వంగి మాళ్ళ. సునంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన ఎల్లమ్మ దేవాలయంలో ఈరోజు అనగా శనివా రం విగ్రహ ప్రతిష్ట, ద్వాజసంభం కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజ లు పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలి పారు. శుక్రవారం జరిగిన ప్రత్యేక పూజల్లో స్థానిక వైసిపి నియోజకవర్గ నాయకులు గాలివీటి విజ యసాగర్ రెడ్డి (మదన్ రెడ్డి), మధుసూదన్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొ న్నారు. హాజరైన భక్తులకుఅన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

# మహిళకు రక్తదానం

ప్రొద్దుటూరు జూన్ 2, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలోని పెన్నానగర్‌కు చెందిన పి.చిన్నక్క అనే మహిళ రక్తహీనతతో బాధపడుతూ ఆపరేషన్ కొరకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స నిమిత్తం చేరగా వైద్యు లు ఆమె ఆపరేషన్ కొరకు ఓ పాజిటివ్ రక్తం అవసరమని తెలిపారని ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బైసాని సత్యనారాయణ తెలిపారు. వెంటనే స్పందించి ఆయన సచివాలయ వాలెంటీర్ గా విధులు నిర్వహిస్తున్న ఉదయకుమార్ చేత రక్తదానం చేయించినట్లు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం అంటే ప్రాణదానమని రక్తము ఇచ్చు ప్రతి మనిషి దైవసమానమని తెలిపారు. ప్రస్తుత వేసవి కాలంలో రక్త దాతలు సహృ దయంతో రక్త దానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఉదయ్ కుమార్‌కి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు జిరాఫీ చెస్ పోటీలు

ప్రొద్దుటూరు జూన్ 2, ప్రభాతవార్త



పౌరగ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు రామేశ్వరం గ్రంథాలయం ఆధ్వర్యంలో శుక్ర వారం వసంతపేట మున్సిపల్ హైస్కూలులో నిర్విహించిన సమ్మర్ క్యాంపులో 34 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిరాఫీచెస్ కోచ్ లు గంగాధర్ రెడ్డి, దస్తగిరి రాజా, నాగార్జున, అరవింద్ తేజస్ ల పర్యవేక్షణలో విద్యార్థులకు జిరాఫీ చెస్ పోటీలు నిర్వహించారు ఈ పోటీ లో బాలుర విభాగంలో వి.శివ అజయ్ కుమార్ రెడ్డి ప్రథమ స్థానంలో సి.రవీంద్రబాబు, ఎ. భానుప్రసాద్‌లు ద్వితీయ, తృతీయ సామంలో గెలుపొందారు. బాలికల విభాగంలో ఎ.వి. జి నాగమానస ప్రథమ, పి తేజస్వీ ద్వితీయ పి. శ్రీనిధి తృతీయ స్థానంలో గెలుపొందారు. వీరికి సమ్మర్ క్యాంపు ముగింపు రోజున బహుమతులు అందజేస్తామన్నారు. తరువాత రిటైర్డ్ వైమానికదళ ఎ.ఇ.వెంకట కొండయ్య విద్యార్థులకు జనరల్ నాలెడ్జి క్విజ్ ప్రశ్నలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, హైస్కూలు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పించాలి

## - కడప సిటీ టీడీపీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య

కడప వైద్య విభాగం, జూన్ 2, ప్రభాతవార్త:



నానాపల్లె లేఅవుట్ జగనన్న కాలనీలో లబ్ధిదారులకు ఎటువంటి మౌలిక వసతులు లేవని కనీసం బేస్‌మెంట్ గునాధికి, క్యూరింగ్ చేసుకునేందుకు నీరు లేదని డబ్బులు ఉన్న వారు ట్యాంకర్లతో కొనుక్కొని నీరు పోసుకుంటున్నారు. డబ్బులు లేని వారి పరిస్థితి ఏంటో ఒక సారి మీరు ఆలోచించండి అని స్పెషల్ ఆఫీసర్ ఎస్‌సీ వినతిపత్రం ఇచ్చారు. ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ డివిజన్ ఇన్‌ఛార్జిలు బండి జయశేఖర్, 47వ డివిజన్ కొండ్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, కుంట శివ, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘన జీవామృతంతో మేలైన దిగుబడులు

వాల్మీకిపురం, జూన్ 2 ప్రభాతవార్తః



ప్రకతి సాగులో ఘన జీవామతం వాడకం వలన మేలైన దిగుబడులు సాధ్యమవుతాయని ప్రకృతి వ్యవసాయ మండల రీసోర్సుపర్సన్ రెడ్డిబాషా అన్నారు. శుక్రవారం మండలంలోని వెలగపల్లె గ్రామంలో ప్రకతి సాగు సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు ఘనజీవామతం తయారీ విధానాన్ని చేయించడంతో పాటు అవగాహన కల్పించారు. గ్రామ రైతు గోవిందరెడ్డి 500 కిలోల సామర్థ్యం గల ఘన జీవామతంను తయారు చేయించారు. అనంతరం రెడ్డిబాషా మాట్లాడుతూ జీవామతం వలన భూమి లోపల ఎక్కువ సంఖ్యలో సూక్ష్మజీవులు వద్ది చెందుతాయని తద్వారా మొక్కకు కావలసిన పోషకాలు అందుతాయని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో ప్రకతి సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ బీమా కోసం రెన్యువల్ చేసుకోండి

పులివెందుల రూరల్, జూన్ 2, ప్రభాతవార్త :



వైఎస్ఆర్ బీమాలో పేర్లు నమోదైన వారు వాలంటీర్ల ద్వారా రెన్యువల్ చేయించుకోవాలని మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి తెలిపారు. ఉలిమెళ్ల వార్డు సచివాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైఎస్ఆర్ బీమా పథకం అమలు తీరును పరిశీలించారు. రేషన్‌కార్డు కలిగి ఇంతవరకు పేర్లు నమోదు చేసుకోని వారు ఈనెల 7వ తేదీలోగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అడ్మిన్, వెల్ఫేర్ సెక్రెటరీలతో సమావేశం నిర్వహించారు.

## బీజేపీ మోసకారితనంతో రాష్ట్రానికి అన్యాయం

వేంపల్లె, జూన్ 2, ప్రభాతవార్త :



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మోసగారితనంతో, రాష్ట్రంలోని టీడీపీ, వైకాపాల చేతకానితనంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. వేంపల్లెలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి సరిగ్గా నేటికి 9ఏళ్లు పూర్తయిందని, ఈ 9ఏళ్లలో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్ర విభజన సందర్భంగా కే ంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సీమాంధ్రకు ప్రత్యేకహోదా, ప్రత్యేక ప్యాకేజీ, ప్రత్యేక ఆర్థికసాయం అనే మూడు వరాలిచ్చిం దన్నారు. ఈ వరాలు అమలై ఉంటే సీమాంధ్ర స్వర్ణాంధ్రగా మారి ఉండేదన్నారు. కేంద్రం రాష్ట్రానికి కొండంత ఇవ్వాల్సి ఉండగా గోరంత మాత్రమే ఇచ్చిందన్నారు. బీజేపీ చేతిలో ప్రాంతీయ పార్టీలైన టీడీపీ, వైసీపీలు కీలుబొమ్మలుగా, కబాళీలు గా తయారయ్యాయన్నారు. ఈ నేపథ్యంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో దుష్టత్రయ పార్టీలైన బీజేపీ, టీడీపీ, వైకాపాలను ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రాష్ట్ర ప్రజలకు తులసిరెడ్డి పిలుపునిచ్చారు.

## తల్లి పిల్లల సంక్షేమ లక్ష్యంగా అంగన్వాడీలు పనిచేయాలి

సిడిపిఓ రాజేశ్వరి



చిట్వేలి, జూన్ 2 ప్రభాతవార్త

తల్లి పిల్లల సంక్షేమ లక్ష్యంతో అంగన్వాడి సెంటర్లు పనిచేయాలని సిడిపిఓ రాజేశ్వరి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎంపిడిఓ సభాభవనంలో ఏర్పాటు చేసిన చిట్వేలి ప్రాజెక్టు సంక్షేమానికి ముఖ్యఅతిథిగా తాను హాజరయ్యారు. తాను మాట్లాడుతూ జూన్ మాసం నుంచి అమ్మబడి నుంచి పిల్లలు అంగన్వాడి స్కూల్ కు వస్తారని వారిలో భయాన్ని తొలగించి చిరునవ్వుతో ఆహ్వానిస్తూ ఆట పాటలతో విద్యను నేర్పించడం, చదువుపై వారికి ఇష్టాన్ని కలిగిస్తూ నైపుణ్యాన్ని పెంచాలన్నారు. 90 శాతం మేర మెదడు అభివృద్ధి అంగన్వాడి సెంటర్లలోనే జరుగుతుందని అంగన్వాడి వర్కర్‌లు, హెల్పర్‌లు పిల్లలతో సహనంగా ఉండి ఎక్కువ సమయం గడపాలన్నారు. గర్భవతులపై బరువు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఈ ప్రాజెక్టు సమావేశంలో గ్రేడ్-1 సీనియర్ సూపర్‌వైజర్ వసుంధర, విజయ, నిర్మల, గ్రేడ్-2 సూపర్‌వైజర్ సురేఖ ఇంకా చిట్వేలి, పెనగలూరు అంగన్వాడి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'జగనన్న పాలవెల్లువ'పై గ్రామసభలు

పెండ్లిమర్రి, జూన్ 2, ప్రభాతవార్త:



మండలంలోని కొత్తగంగిరెడ్డిపల్లె సచివాలయం పరిధిలోని అగ్రహారం గ్రామసభ నిర్వహించి జగనన్న పాలవెల్లువపై పాడి రైతులకు అవగాహన కల్పించినట్లు ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండూరు, నందిమండలం, ఉలవలపల్లె, సోగులపల్లె తదితర గ్రామాలలో రైతులతో మాట్లాడుతూ పాలవెల్లువ లబ్ధిదారులు తమ పాలను అందజేసి లబ్ధి పొందాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేజీసెట్ - 2 కే 23 ఫలితాలు



కడప, మే 2 ప్రభాతవార్త :

గత నెల మే 1వ తేది నుంచి 4 వ తేదీ వరకు నిర్వహించిన కేజిసెట్-2%ఎ%23 పరీక్షా ఫలితాలను 02.06.2023వ తేదీ శుక్రవారం నాడు కందుల గ్రూప్ విద్యాసంస్థలు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) విడుదల చేసారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ ఇంటర్మీడియేట్‌లో ప్రతిభ ఉండి ఇంజినీరింగ్ చేయగల నిరు పేద విద్యార్థుకు ఈ సెట్ చక్కటి అవకాశం అనీ ప్రతిభగల విద్యార్థులకు తమ వంతు ప్రోత్సాహం కల్పిస్తున్నామని, వారిని అన్ని విధాల తీర్చిదిద్దడమే లక్ష్యం అనీ, విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తామన్నారు. తాము నిర్వహించిన ఈ కేజిసెట్ పరీక్షలకు రాయలసీమ నుంచి అపూర్వ స్పందన లభించిందని, గత ఏడాది కంటే ఈ ఏడాది దాదాపు 3 వేల మంది విద్యార్థులు హాజరు కావడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, కేఎల్ ఎం మహిళ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం వి రత్నమ్మ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, వివిధ విభాగాల అధిపతులు, అడ్మిషన్స్ - డీన్ శ్రీ కే రామమోహన్ రెడ్డి, సెట్ కార్య నిర్వాహక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం

రామాపురం, జూన్ 02ప్రభాతవార్త:



ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కమిటీ సమావేశానికి ఎపి రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరు కావడం జరిగింది. ఆయన ఆధ్వర్యంలో మండల కమిటీ వేయడం జరిగింది. ఈ మండల కమిటీ అధ్యక్షులుగా పోలూరు రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా ఒదివేటి వెంకటరమణ, బండపల్లి రామాంజనేయులు, కోశాధికారిగా ఒదివేటి కృష్ణయ్య, సహాయ కార్యదర్శిగా సుండుపల్లి వెంకటేష్, రైతు సంఘం మండల మహిళా అధ్యక్షులుగా ఒదివేటి లక్ష్మీదేవి, రైతు నాయకులు, సుండుపల్లి ఓబులేసు, పాలకొండ హరి, ఆర్. శ్రీనివాసులులను మండల రైతు సంఘం కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

## జగనన్న కాలనిల్లో పనులను వేగవంతం చేయండి

డిఇ బాలనరసింహులు




రైల్వేకోడూరు, జూన్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనిలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రైల్వేకోడూరు పంచాయతిరాజ్ డిఇ తిప్పన బాలనరసింహులు అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతిరాజ్ కార్యాలయంలో మండలంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జగనన్న కాలని నిర్మాణాలను వేగవంతంగా చేపట్టి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను తు.చ పాటించి వారికి కేటాయించిన నిర్ణీత గడువులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని, ఏవైనా చిన్నపాటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అదేవిధంగా కొంతమంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని అటువంటివారిపై తప్పక శాఖాపరమైన చర్యలు ఉంటాయన్నారు. బాధ్యతతో వారికి కేటాయించిన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి లబ్దిదారులకు అప్పజెప్పే విధంగా కృషి చేయాలని బాలనరసింహులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్‌లు ఆంజనేయ ప్రసాద్, ఎస్ఎం బాషా పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారమే పరమావధిగా పోరాడిన పోరాట యోధుడు కామ్రేడ్ శంకరయ్య

– మంగంపేట అభివృద్ధికి తనదైన శైలిలో కృషి



ఓబులవారిపల్లె, జూన్ 2, ప్రభాతవార్త:

మంగంపేట చరిత్రలో ఒక్కడు కామ్రేడ్ శంకరయ్య అని రాష్ట్ర తెదేపా ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయులు అన్నారు. శుక్రవారం మంగంపేటలో తన స్వగృహం నందు నిర్వహించిన శంకరయ్య సంస్మరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేసిన సేవలు ఆయన పోరాటాల ఫలితంగా వచ్చిన ఫలితాలను కొనియాడారు. దళితుల అభ్యుదయ వాది సంఘ సంస్కర్త ఎన్నో పోరాటాలు చేసి మంగంపేట అభివృద్ధికి తన వంతు కృషి చేసిన నాయకుడు కమ్యూనిస్టు నాయకుడిగా సర్పంచిగా ఎన్నో సేవలు అందించారన్నారు. అనంతరం కార్మిక నాయకుడు సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కమ్యూనిస్టు నాయకుడిగా ప్రశ్నించే తత్వం పోరాడే ధీరత్వం ఒక సమస్యను పరిష్కంచేంత వరకు పోరాటాలు చేస్తూ అనినిత్యం ప్రజా సమస్యల పట్ల స్పందించే వారన్నారు. అన్ని విధాలా తన కుమారులు ఆయన లేని లోటును తీరుస్తారని ఎంతో ఆనందంగా స్మారక శిఖరం స్థూపం అంగరంగవైభవంగా అనేక కార్యక్రమాలు చేపట్టించడం ఎంతో అభినందనీయమన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వెంకటరమణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గల్లా నారాయణ, మాజజీ ఉప ఎంపీపీ గునిపాటి చెన్నరాయుడు, కల్లా చలపతి, కార్మిక నాయకులు సీపీఐ, సీపీఎం నాయకులు ఈశ్వరయ్య నాగ సుబ్బారెడ్డి, పి.మణి, ఒబిలి పెంచలయ్య, కృష్ణవేణి కుటుంబ సభ్యులు కిరణ్‌కుమార్, జైశంకర్, బాబు, వెంకటేష్, చంద్రకళ, సురేష్, సీపీఓ సుదర్శన్ రెడ్డి, సగినాల సుబ్రమణ్యం, పోకూరు మురళీ, బండారు భాస్కర్, ప్రకాష్, వెంకటేష్, లక్ష్మీనారాయణ కార్మిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సెంచురీ ప్లైవుడ్ పరిశ్రమలో నిరుద్యోగులకు ఉద్యోగాలు

– ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చేతుల మీదుగా నియామక పత్రాలు




బద్వేలు, జూన్ 02 ప్రభాతవార్త :

గోపవరం మండలం ప్రాజెక్టు కాలనీ వద్ద ఏర్పాటవుతున్న సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమలో నిరుద్యోగులకు శుక్రవారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ డా॥ సుధ, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. స్థానిక రాచపూడి నాగభూషణం కళాశాలలో ఈ కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే డా॥ సుధ, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఆర్డీవో ఆకుల వెంకట రమణ, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, సైంచురీ ప్లైవుడ్ జనరల్ మేనేజర్ రమేష్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్న అనేక మంది నిరుద్యోగులకు ఇది ఒక సువర్ణ అవకాశం అన్నారు. శరవేగంగా జరుగుతున్న సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ ద్వారా 36 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించడం సంతోషకరం అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అనేక ప్రాంతాల్లో కృషి చేస్తుందని, ప్రైవేట్ పరిశ్రమ ద్వారా, ఇతరత్రా శాఖల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగులకు అవకాశాలు కల్పిస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కృషితో గోపవరం మండలంలో సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ ఏర్పాటు చేయడం, తద్వారా ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం శుభ పరిణామం అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ భవిష్యత్తులో మరెన్నో ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రస్తుతానికి కొంత మందికే ఉద్యోగ అవకాశాలు లభించడం జరిగిందని, పరిశ్రమ పూర్తయ్యే లోపల చాలా మంది ఉన్నత చదువులు చదివిన వారందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఆర్డీవో ఆకుల వెంకట రమణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు ఇది ఒక గొప్ప సువర్ణ అవకాశం అని, ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ఈ పరిశ్రమ ద్వారా అనేక మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి స్టేట్ టూరిజం కార్పోరేషన్ డైరెక్టర్ అల్లా బకాష్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, సాయి కృష్ణ, మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ రమణారెడ్డి, కన్వీనర్ యద్దారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు బంగారు శీనయ్యతో పాటు సెంచరీ పరిశ్రమ ఉద్యోగులు మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నగరాభివృద్ధే లక్ష్యం

– అభివృద్ధి పనులకు స్టాండింగ్ కమిటీ ఆమోదం

కడప కార్పొరేషన్, జూన్ 2, ప్రభాతవార్త:



కడప నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని కడప నగర మేయర్ కె.సురేష్‌బాబు తెలిపారు. అందులో భాగంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. కడప నగరపాలక సంస్థలో శుక్రవారం స్టాండింగ్ కమిటీ సమావేశం మేయర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగింది. అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. 46వ డివిజన్ దర్గామిట్టలో రాయలపంతుల పల్లి లో రోడ్డు నిర్మాణం రూ.22.80లక్షలు, కేసీ కెనాల్ రోడ్ల విస్తరణకు రూ.48.50 లక్షలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. కడప మున్సిపల్ మైదానంలో 60 రోజుల పాటు నిర్వహించడానికి రూ.15.75 లక్షలకు ఎస్ఎస్ హ్యాండ్లూమ్స్ హ్యాండ్ క్రాఫ్ట్ అండ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌కు ఆమోదించారు. హార్టికల్చర్ విభాగం సంబంధించి రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటడం, డివైడర్లలో కలుపు మొక్కలు తొలగించడం, మొక్కలకు నీరు పెట్టడం, రింగ్ రోడ్డు లో గల గడ్డిని తొలగించడం వంటి పనుల కోసం 12 మంది కార్మికులకు 11 నెలలకు రూ.15.84లక్షలు, టౌన్ లెవెల్ ఫెడరేషన్ మెప్మా వారు కార్మికులను సప్లై చేసినందుకు గాను 2% చెల్లింపులకు ఆమోదం తెలిపింది. ఇలా 9 పనులకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. కార్యక్రమంలో సభ్యులు మహ్మద్ షఫీ, మేసా ప్రమీల, శిరీష, డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, మేనేజర్ హిదయతుల్లా, టీపీవో సంజీవ్‌కుమార్, ఎస్ఈ రత్నాల రాజు, డీఈఈ కరీము ల్లా, రాజేష్, అబీద్ హుసేన్, వేణుగోపాల్, రెవెన్యూ అధికారులు విజయభాస్కర్ గౌడ్, కన్నయ్య, ఏడీ అనిల్‌కుమార్, ఎస్సై రవీంద్ర, ఏటీవో అంజనీకుమార్, మేయర్ సీసీలు విశ్వనాథ్‌రెడ్డి, శివకుమార్‌లు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవీ అమ్మవారికి విశేష పూజలు



బద్వేలు అర్బన్, జూన్ 02 ప్రభాతవార్త :

పట్టణంలోని పోరుమామిళ్ళ రోడ్‌లో అమ్మవారిశాల వీధిలో వెలసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి శుక్రవారం తెల్లవారుజామున ఆలయ అర్చకులు సుబ్రమణ్యం శర్మ ఆధ్యంలో విశేష పూజలు నిర్వహించడం జరిగింది. తెల్లవారుజాము నుండే పలువురు భక్తులు భక్తి శ్రద్ధలతో వాసవీ అమ్మవారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులకు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజాతో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**కనక దుర్గమ్మ అమ్మవారికి విశేష పూజలు:**

పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనక దుర్గమ్మ అమ్మవారికి శుక్రవారం పంచామృతాభిషేకం,కుంకుమార్చనతో పాటు పలు రకాల విశేష పూజలను ఆలయ కమిటీ సభ్యులు, సబ్ జైల్ సూపరింటెండెంట్ శ్రీహరి, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, వడ్లపూటి నాగభూషణం, సుబ్బరాజాతో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులకు ఆవోపా కమిటీ అధ్యక్షులు నూకల రెడ్డెయ్య, సెక్రటరీ శ్రీధర్, ఆవోపా మహిళా విభాగ్ అధ్యక్షురాలు సముద్రాల మాధవీ లత, సెక్రటరి పెసల శ్రీవాణి, ట్రెజరర్ దర్శి సౌజన్యతో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు. దుర్వాసుల సందీప్ కుమార్, సతీమణి సంధ్యారాణి కుటుంబ సభ్యుల సహకారంతో మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆవోపా మహిళా విభాగ్ కమిటీ సభ్యులు తెలిపారు.

## వైభవంగా ప్రసన్న వేంకటేశ్వర స్వామి సంప్రోక్షణ, కుంబాభిషేకం

4 నుండి 8వ తారీఖు వరకు ప్రతిష్ఠ మహోత్సవాలు – దేవాదాయ శాఖ ఈవో సి.శివయ్య

బద్వేలు అర్బన్, జూన్ 02 ప్రభాతవార్త :



బద్వేలు మండలం అనంతరాజపురం గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఈ నెల 4వ తారీఖు పౌర్ణమి ఆదివారం నుండి 8వ తారీఖు గురువారం వరకు దేవాదాయ శాఖ అధికారి శివయ్య, ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ మెంటా అశోక్ మరియు పలువురు కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో స్వామివారికి పలు రకాల విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా దేవస్థానం నందు గాలి గోపురం, విమాన గోపురం జీర్ణమైనందున వాటి స్థానం నందు నూతనంగా నిర్మించబడిన శ్రీవారి విమాన గోపురం, రాజగోపురం, కలశ స్థాపన, కుంబాభిషేకం కార్యక్రమంతో పాటు పలు ప్రత్యేక పూజలను వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య నిర్వహించడం జరుగుతుందన్నారు. 4వ తారీఖు ఆదివారం సాయంత్రం గో పూజ, యాగశాల ప్రవేశం, భగవత్ విశ్వకేశ ఆరాధన, వాసుదేవ పుణ్యా:వచనం, రక్షాబంధనం, గంగ పూజ, మృత్యుంగ్రహణం, అంకురార్పణ, దీప పూజ, వాస్తు పూజ, అగ్ని ప్రతిష్ఠతో పాటు పలు రకాల పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే 5వ తారీఖు ఉదయం సుప్రభాత సేవ, వేద పారాయణం, ప్రబంధ పారాయణం, యాగశాల ఆరాధన, మూర్తి హోమం, ప్రధాన హోమం, సేవా కాలం, అలాగే సాయంత్రం యాగశాల ఆరాధన, కలశ ఆరాధన, మూర్తి హోమం, 6వ తారీఖు ఉదయం 6 గంటల నుండి సుప్రభాత సేవ, 8 గంటల నుండి తిరుప్పావడ సేవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 7వ తారీఖు ఉదయం 8 గంటల నుండి యాగశాల ఆరాధన, ఆది దేవతా గరుడా అనంత ఆంజనేయ దేవత, మూలమంత్ర హోమం, చక్రాజ్ఞ మండల ఆరాధన, చక్రాజ్ఞ మండల హోమం, సాయంత్రం 6 గంటలకు సహస్ర దీపాలంకరణ సేవ, 8వ తారీఖు గురువారం ఉదయం 7 గంటలకు మహా సంకల్పంతో ప్రధాన వ్యాస హోమం, ప్రాణ ప్రతిష్ఠ హోమం, మహా పూర్ణాహుతి, కలశ కుంబాభిషేకం, అలంకారం, సేవా కాలం, సాయంత్రం 4 గంటలకు శ్రీశ్రీశ్రీ తిరుకళ్యాణ మహోత్సవ కార్యక్రమం, అనంతరం స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, కావున బద్వేలు ప్రాంత ప్రజలందరూ స్వామివారి ప్రత్యేక కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కామసముద్రం నాగమణి, మెంటా చంద్రయ్య, యాపరాల పెద్ద వీరయ్య, చల్లా రమణమ్మ, ఆనేగొందు లక్షుమ్మ, మజ్జారి సుబ్బయ్య, నాగయ్యగారి వెంకట సుబ్బమ్మ, చెంచాని చిన్న గురవయ్యతో పాటు పలువురు తెలియజేశారు.

**దాతల సహకారంతో ఏర్పాట్లు :**

శ్రీ లక్ష్మీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం పున: ప్రతిష్ఠలో భాగంగా మహా కుంబాభిషేకం, సంప్రోక్షణ కార్యక్రమాలకు తరలివచ్చే భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని డా॥ గాలం సత్య శ్రీనివాసరావు, సతీమణి డా॥ సంధ్యారాణి కుటుంబ సభ్యులు, అలాగే 4 నుండి 6వ తారీఖు వరకు డా॥ మెంటా ప్రసన్న నారాయణ, సతీమణి నాగమణి కుటుంబ సభ్యుల సహకారంతో పూల ధర్మం, అలాగే అమ్మవారి దేవస్థానమునకు పిఓపి రంగులు చాటకొండు నరసింహారావు సతీమణి సుబ్బరత్నమ్మ కుటుంబ సభ్యులు, ఆలయానికి సున్నం కీ॥శే॥ ఒంటే వీరయ్య కుటుంబ సభ్యులు, అలాగే 7వ తారీఖున బుధవారం కొంకుల రామకృష్ణ, ధర్మపత్ని రత్నమ్మ, 8వ తారీఖున కీ॥శే॥ చెవుల నరసింహారావు, ధర్మపత్ని వెంకట సుబ్బమ్మ కుటుంబ సభ్యుల సహకారంతో పూల ధర్మం కార్యక్రమం చేపట్టడం జరిగిందని దేవాదాయ శాఖ ఈవో శివయ్య, ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ మెంటా అశోక్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ ఉత్సవాలకు సహకరించిన పలువురు దాతల సేవలు అభినందనీయం అన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 02ప్రభాతవార్త:



ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో శుక్రవారం మండల ఉపాధ్యక్షుడు సి. బాషా సమీక్ష నిర్వహించారు. వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు సమస్యలపై చర్చింన సందర్భంగా అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ సంబంధించిన శాఖ అధికారులు సత్వరమే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సి. బాషా మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు అందరికీ అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. పంచాయతీ విస్తరణ అధికారి భాస్కర్ బాబును శాలువతో సత్కరించారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, ఎంపిడివో నూర్జహాన్, జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, టేకూరుపేట సర్పంచ్ రమణారెడ్డి, కోఅప్షన్ మెంబర్ అల్లా, ఎంపిటిసిలు, శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గౌనుపల్లె బాలె భౌతికకాయానికి నివాళులర్పించిన రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, జూన్ 02ప్రభాతవార్త:



చిన్నమండెం మండలం దేవగుడి పల్లె గ్రామం, కురువపల్లిలో ఉండే గౌనుపల్లె బాలు (మణికంఠ బాలు) 10 రోజుల ముందు ప్రనమాదవశాత్తు యాక్సిడెంట్‌లో గాయపడి చికిత్స పొందుతూ గురువారం రోజు తిరుపతిలో మరణించాడు. అతనికి శుక్రవారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆ విషయం తెలుసుకొన్న టిడిపి నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, శివయ్య నాయుడు, రియాజ్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం స్మగ్లర్లపై పోలీసుల దాడులు

– నలుగురు అరెస్ట్ – 7 దుంగలు, ఒక కారు, ద్విచక్ర వాహనం, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం : ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

కడప క్రైం, జూన్ 2, ప్రభాతవార్త:




జిల్లాలోని మైదుకూరు మండలం లంకమల అటవీ ప్రాంతంలో ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురు స్మగ్లర్లను ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసినట్లు కడప ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. వారి వద్ద నుంచి 300 కేజీల బరువుగల 7 దుంగలు, ఒక కారు, ఒక మోటారు సైకిల్, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. రాబడిన సమాచారం మేరకు తన ఆదేశాలతో ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ సీఐ నాగభూషణం, మైదుకూరు అర్బన్ సీఐ చలపతి, ఎస్సై మద్దిలేటి, వారి సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం 5.30 గంటల సమయంలో మైదుకూరు మండల సమీపంలోని యాకర్లగ్రామం వద్ద ఈ స్మగ్లర్లను అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరు ఎర్రచందనం దుంగలు నరికి వాహనంలోకి లోడు చేస్తుండగా టాస్క్‌ఫోర్స్, మైదుకూరు పోలీసులు దాడులు నిర్వహించి వారిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. అరెస్టు అయిన వారిలో తమిళనాడుకు చెందిన తిరుమన్నామలైకి చెందిన వెల్లిముత్తు తంగరాజు, పర్యూర్ గ్రామానికి చెందిన వెల్లియన్ సౌందర్ శంకర్, కడప జిల్లా వల్లూరు మండలం పెద్దనపాడుకు చెందిన రాజశేఖర్, ఖాజీపేట మండలం ముత్తులూరుపాడుకు చెందిన రామ సుబ్బారెడ్డిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరిని విచారించగా రాజశేఖర్ గతంలో ఫారెస్ట్ గార్డుగా రైల్వేకోడూరులో 2004 నుంచి 2013 వరకు పని చేసిన సమయంలో స్మగ్లర్లకు సహకరించడంతో ఇతనిపై కేసులు నమోదు చేసి ఉద్యోగం నుంచి తొలగించడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లా పెనుగొండలో ఇతనిపై ఒక ఎర్రచందనం కేసు కూడా నమోదైందన్నారు. రామసుబ్బారెడ్డి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా వనిపెంట రేంజిలోని గంజికుంట సెక్షన్ నీలాపురం బీట్ ఆఫీసర్‌గా పని చేస్తున్నాడని ఇతను కూడా గతంలో స్మగ్లర్లకు సహకరించినట్లు తేలిందన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడినా, సహకరించినా ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకొని పీడీ యాక్ట్ కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. స్మగ్లర్లను అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించడంతో పాటు రివార్డులు కూడా అందజేసినట్లు ఎస్పీ తెలిపారు.

